విజృంభిస్తున్న విష జ్వరాలు

- డొంకేశ్వర్ మండలంలో డెంగీ కేసు నమోదు
- గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం



డొంకేశ్వర్(ఆర్మూర్): విష జ్వరాలతో డొంకేశ్వర్ మండలం అల్లాడుతోంది. గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతోపాటు ప్రజలు జాగ్రత్తలు పాటించక పోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో ప్రజలు ప్రమాదకర డెంగీ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ లాంటి రోగాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలోనే డెంగీ కేసు నమోద వడం ఆందోళన కలిగిస్తోంది. విష జ్వరాల లక్షణా లు ఉండడంతో ప్రజలు స్థానిక పీహెచ్‌సీతోపాటు ప్రయివేటు ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. రక్త పరీక్షలు చేయించుకుని మందులతో వైద్యం పొందుతున్నారు. దీంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఓపీ కేసుల సంఖ్య రోజురోజుకు పెరు గుతోంది. గడచిన కొన్ని రోజుల్లోనే దాదాపు వంద మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఇక ప్రయివే టు ఆస్పత్రులకు వెళ్లిన వారిని లెక్కలోకి తీసుకుంటే విష జ్వరాల బారిన పడిన వారి సంఖ్య ఎక్కువే ఉం టుంది. డొంకేశ్వర్ మండలంలో ఒక పీహెచ్‌సీతో పాటు నికాల్‌పూర్, మారంపల్లి, నూత్‌పల్లి, దత్తపూ ర్, గాదేపల్లి, డొంకేశ్వర్ కలిపి ఆరు ఆ రోగ్య ఉప కేంద్రాలున్నాయి. ఉప కేంద్రాల్లో జ్వ రాలు, ఒళ్లు నొప్పులు, జలుబు, దగ్గుకు సంబంధించిన మం దులు అందుబాటులో ఉంచారు. విష జ్వరాలను తేల్చే ర్యాపిడ్ కిట్లు కూడా సరఫరా చేశారు. రెగ్యు లర్ ఏఎన్‌ఎంలు ఉన్న చోట వైద్య సేవలకు ఇబ్బం ది లేకపోగా, కాంట్రాక్టు ఏఎన్‌ఎంల సమ్మె కారణం గా, వారు పని చేసే కేంద్రాల్లో ఇబ్బందిగా ఉంది.

అధ్వానంగా పరిసరాలు..

డ్రెయినేజీలు తీయడంతోపాటు చెత్తను తొలగిం చే బాధ్యత గ్రామ పంచాయతీలదే. అయితే, మురికి కాల్వలు సక్రమంగా తీయకపోవడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. చిన్నపాటి కుం టల్లో నిలిచిన వర్షపు నీటిలో కూడా దోమలు పెర గడానికి ఆస్కారముంది. వైద్యరోగ్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశాలు గ్రామాల్లో ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నారు. ఇంటి పరిసరాల్లోని నిలిచిన నీటిని తొలగించి, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కానీ, ప్రజలు వాటిని నిరంతరం గా పాటించకపోవడంతో దోమలు పెరుగు తున్నాయని చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి, పరిసరాలు శు భ్రంగా ఉం డేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతు న్నారు.

“ పీహెచ్‌సీలో అన్ని వైద్య పరీక్షలు చేస్తున్నాం..

మండల కేంద్రంలో ఒక డెంగీ కేసు నమోదు కావ డంతో వైద్య సిబ్బంది అంతా అప్రమత్తం అయ్యాం . విష జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య పెర గడంతో ఆస్పత్రికి ఓపీ పెరిగింది. అన్ని వైద్య పరీ క్షలు టీ–హబ్ ద్వారా ఇక్కడే చేస్తున్నాం. వ్యాధు లకు అవసరమైన మందులను అందజేస్తున్నాం. ర్యాపిడ్ కిట్లు సైతం సబ్ సెంటర్లకు సరఫరా చేశాం . దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలే అప్రమత్తం గా ఉండాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. దోమతెరలు తప్పక వినియోగించాలి.

– సురేందర్, హెల్త్ సూపర్‌వైజర్, డొంకేశ్వర్

అన్ని వర్గాలకు అండగా ఉంటా

నందిపేట్(ఆర్మూర్): అన్ని వర్గాల ప్రజలకు అం డగా ఉంటానని, మరోసారి తనను ఆశీర్వదించాల ని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వివేకానంద చౌరాస్తా వద్ద బుధవారం ఆయన సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేనే చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపిస్తాయని, నా కార్యకర్తలే నాకు శ్రీరామ రక్ష అని కొనియా డారు. బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు, యువ కులు పాల్గొన్నారు.


నందిపేటలో సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

హరితహారంపై అధికారుల నిర్లక్ష్యం

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలం గాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం పథకం అధి కారుల నిర్లక్ష్యంతో పూర్తిగా నీరుగారుతుందని బీజే పీ నాయకులు అన్నారు. పట్టణంలోని రైతుబజా ర్‌లో హరితహారం మొక్కలను బుధవారం వా రు పరిశీలించి, మాట్లాడారు. వేల మొక్కలు నాట కుం డా అధికారులు నిర్లక్ష్యంగా పడేశారన్నారు. దీంతో ప్రభుత్వ నిధులు వృథాఅవుతున్నాయని తెలిపారు. కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్ పాల్గొన్నారు.



ఎన్నికలప్పుడే బీసీలు గుర్తుకువస్తారు



నందిపేట్(ఆర్మూర్): బీఆర్‌ఎస్ నాయకులకు ఎన్నికలప్పుడే బీసీలు గుర్తుకు వస్తున్నారని, తర్వాత వారిని మరిచిపోవడం పరిపాటేనని జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్ విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బీసీల జపం చేస్తుందని, ఎన్నికల్లో పోటీ చేస్తే బీసీల సత్తా తెలుస్తుంద న్నారు. ఆర్మూర్‌లో కాంగ్రెస్ టికెట్ ఎవరికి వచ్చినా, కలిసి కట్టుగా పనిచేస్తామన్నారు. నాయకులు మహిపాల్, పెంట ఇంద్రుడు, సాయరెడ్డి, గంగాధర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బాల్కొండలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

మోర్తాడ్: రాబోయే ఎన్నికల్లో బాల్కొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని పీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాద వ్ ధీమా వ్యక్తం చేశారు. ఏర్గట్ల మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. సునీల్‌రెడ్డికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని చెప్పా రు. నాయకులు శివన్నోల్ల శివకుమార్, సోమ దేవా రెడ్డి, ఆడెపు గంగాప్రసాద్, వడ్లూరి శ్యాంసన్, జీవ న్, మునీర్, పన్నాల సర్సారెడ్డి, అన్వేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

లబ్ధిదారులకు మడిగెలను కేటాయించాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రైతుబజార్‌లో నిర్మిం చిన మడిగెలను అర్హులైన లబ్ధిదారులకు కేటాయిం చాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీని వాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు రైతుబజార్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మడిగెలను ఆ ర్మూర్ ప్రాంతంలో కూరగాయలు విక్రయించే వారి కి ఇవ్వాలన్నారు. పైరవీలకు తావివ్వకుండా నిజమై న లబ్ధిదారులకు మడిగెలను కేటాయించాలని పేర్కొన్నారు. నాయకులు ద్యాగ ఉదయ్, జెస్సు అ నిల్, రాజు, పులి యుగంధర్, విజయ్ దొండీ ప్రకాష్, పాన్ శీను, పోల్కం వేణు, ప్రశాంత్, ఉద య్, ప్రశాంత్ పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

విద్యాసంస్థల్లో రక్షాబంధన్ వేడుకలు


మామిడిపల్లిలో జెంటిల్ కిడ్ పాఠశాలలో రాఖీలతో విద్యార్థులు..


ఆర్మూర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియో జకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో బుధవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భం గా ఆయా పాఠశాలల్లో బాలికలు బాలురకు రాఖీలు కట్టారు. అనంతరం ఒకరినొకరు శుభాకాం క్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆర్‌ఎస్‌ఎస్ ఇం దూర్ జిల్లా సహా కార్యవహా ఆర్మూర్ సతీష్, ఉపా ధ్యాయులు మాట్లాడుతూ.. పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తోబుట్టువుల మధ్య ప్రేమ అనురాగాలు పంచే పండుగ అన్నారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి అక్కా తమ్ముళ్ల ప్రేమకి రూప మన్నారు.


వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో..


రెంజల్ హైస్కూల్‌లో..

మార్కెట్లో 'రాఖీల' సందడి

ఆర్మూర్‌టౌన్: అక్కా తమ్ముళ్ల, అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతిరూపంగా నిలిచే రాఖీ పం డుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటు న్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలో రాఖీల కొనుగోలు కోసం మహిళలు తరలిరావ డంతో సందడి నెలకొంది. పలు ప్రాంతాల్లో వెలసిన రాఖీ సెంటర్ల వద్ద మహిళలు వివిధ రూపాల్లో అందుబాటులో రాఖీలను కొనుగోలు చేశారు.



తెరుచుకున్న పశువైద్యశాల

సాక్షి ఎఫెక్ట్..

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రాథమిక పశువై ద్యశాల ఎట్టకేలకు తెరుచుకుం ది. ఈ నెల 30న 'సాక్షి'లో ప్రచురితమైన 'తెరుచుకోని ప శువైద్యశాల' కథనంపై పశుసం వర్ధక శాఖ అధికారి జగన్నాథ చారి స్పందించారు. పోస్టింగ్ ఆర్డర్ ప్రకారం జూని యర్ వెటర్నరీ ఆఫీసర్ (జేవీవో) సరళరాణి బుధ వారం విధుల్లో చేరారు. మండల కేంద్రంలో అందు బాటులో ఉండి పశువైద్య సేవలు అందించాలని జేడీ ఆమెను ఆదేశించారు. పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలున్న తన దృష్టికి తేవాలని మం డల పాడి రైతులను సరళరాణి కోరారు.

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

నందిపేట్/బోధన్/భీమ్‌గల్: కాంగ్రెస్ పార్టీ నాయ కులను, కార్యకర్తలను కాల్చిపడేస్తానని వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు నందిపేట, భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. అనం తరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాను న్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖా యమని తెలిసి బీఆర్‌ఎస్ నాయకులు ఒత్తిడికి లోనై బెదిరింపులకు పాల్పడు తున్నారని పేర్కొన్నారు. నాయకులు బైండ్ల ప్రశాంత్, మంద మహిపాల్, ఎడ్డిగారి నిఖిల్, పిరాజీ నాగరాజ్, ఎర్రం పవన్, గం గాదర్, శ్రీనివాస్, నాగేంద్ర, తలారి నవీన్, కల్యాణ్, అవినాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


నందిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నూతన కార్యవర్గం ఎన్నిక



నందిపేట్(ఆర్మూర్): మండల పద్మశాలి కుల సం ఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బొడ్డు రాజ శేఖర్, గౌరవ అధ్యక్షుడిగా మాన్పూర్ భూమేష్, కార్యవర్గ నిర్వాహక అధ్యక్షుడిగా దాసరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా భోగరాము, కోశాధికారిగా ఆకుపత్రి రాంబాబు, ఉపాధ్యక్షులుగా సామల గం గాసాగర్, సాంబారు పద్మకర్, చాట్లసాగర్, ప్రచార కార్యదర్శిగా చింత సందీప్, ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా అడ్డకట్ల కుమారస్వామి, సలహాదారు లుగా తిరుపతి, గంగుల జనార్దన్ ఎన్నికయ్యారు. అనంతరం సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మా నించారు.

అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి



బోధన్: సూర్యాపేట జిల్లా బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్‌పై బీఆర్‌ఎస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పెట్టించిన అక్రమ పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి గైని గంగాధర్ డిమాండ్ చేశారు. పట్టణం లోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జానయ్య యాదవ్‌కు వ స్తున్న ప్రజాదరణను చూసి, ఓర్వలేకనే మంత్రి బీసీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని ఆరోపించారు. ఈ వైఖరిని మార్చుకోవాలని డి మాండ్ చేశారు. నాయకులు సింగాడే పాండు, రా ములు, రామకృష్ణ, సుభాష్, గోపాల్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – కోక్ (తెలుగు) – 11.00, 2.35, 6.10, 9.45
స్క్రీన్-2 – గాండీవధారి అర్జున – 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3 – జైలర్ (తెలుగు) – 11.35, 3.00, 6.25, 9.50
స్క్రీన్-4 – బెదురులంక-2012(తెలుగు)- 12.35,6.50,10.00
బాయ్స్ హాస్టల్(తెలుగు)-3.45

దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలి



మోర్తాడ్: ఓటు హక్కు కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు బీఎల్ వోలు తమ మొబైల్ యాప్‌లో ఆన్‌లైన్ చేయాలని ఏర్గట్ల తహసీల్దార్ ఎండీ యూసుఫ్ ఆదేశించారు. మండలకేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో బుధ వారం ఏర్పాటు చేసిన బీఎల్‌వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎల్‌వోలు ఓటర్ల జాబితా విషయంలో పక్కాగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆర్ఐ సదానంద్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

వర్ని: చందూర్ మండలం మేడిపల్లి, లక్ష్మాపూర్, కారేగాం గ్రామాల్లో బుధ వారం రెవెన్యూ సిబ్బంది ప్రజలకు ఓటు హక్కు వినియోగం, ఓటు ఎలా వేయాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ప్రచార రథాన్ని తిప్పుతూ ఓటు ఆవశ్యకతను వివరించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే స్థానిక బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించాలని సూచించారు. ఉప తహసీల్దార్ ఆసియా ఫాతిమా, సిబ్బంది భూమేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



వేల్పూర్: వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వేల్పూర్‌లో వీరికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి, బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. నాయకు లు సొడ రమేశ్, సొడ చందన్,శోభన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా



మాక్లూర్: ఆపదలో ఉన్నవారికి అండగా నిలు స్తానని బీజేపీ ఆర్మూర్ నియోజవర్గ నాయ కుడు పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో బుధవారం ఆయన మాట్లాడారు. బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ అ భ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిసి కొందరు తనపై తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధిపొందాల ని చూస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలు పు ఖాయం అన్నారు. అనంతరం పలు గ్రామా ల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. నాయకులు పాలేపు రాజు, సంతోష్, గంగారెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆర్మూర్‌టౌన్: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్‌లు అన్నారు. పట్టణంలోని ఏరి యా ఆస్పత్రిలో బుధవారం యూవీన్ ఆప్‌పై శిక్షణ, ఆరోగ్య కార్యక్రమాలపై సమావేశం ని ర్వహించారు. ఈసందర్భంగా ఆయన మా ట్లా డుతూ.. నూతన ఆప్‌లో గర్భిణుల నమో దు, పిల్లలకు ఇచ్చే టీకాలు అన్ని కూడా యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రజలకు ప్రభు త్వ వైద్యసేవలపై అవగాహన కల్పించాలన్నా రు. సీహెచ్‌వో కృష్ణమూర్తి, ఎస్‌యూవో సా యన్న, తరుణ్, తరుణ్, సంపత్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని 20, 23వ వార్డుల్లో ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్ అయ్యప్పశీను కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయిం చారు. అలాగే భాషిత పాఠశాల సమీపంలో రోడ్డు మరమ్మతు పనులు పరిశీలించారు. కాలనీవాసులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్



బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి), బోదే పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి బుధవారం గుండె గుం డెకు కాంగ్రెస్, ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కాంగ్రెస్ పథకాలపై ప్రచారం నిర్వ హించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృ ద్ధులకు, ఒంటరి మహిళలకు పింఛన్ రూ.4వే లకు పెంచుతామని అన్నారు. కాంగ్రెస్‌కే ఓటు వేసి గెలిపించాలన్నారు. నాయకులు సుంకెట్ ర వి, రాహుపాల్, దేవేందర్ పాల్గొన్నారు.

కుల వివక్షను నివారించాలి



కమ్మర్‌పల్లి: సమాజంలో మనుషులంతా స మానమేనని, ఎవరి పట్ల కుల వివక్ష చూపరాద ని, కులవివక్షను నివారించాలని ఏఎస్సై నరేం దర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధ వారం ఆయన పౌరహక్కుల దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడు తూ.. ఎవరైనా కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉపసర్పంచ్ గంగారాం, హాస్టలు వార్డెన్ నవనీత, గ్రామ స్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు



రుద్రూర్: మండల కేంద్రంలో నిర్మించిన రెండు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను బుధవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మైనారిటీ మహిళలకు కేటాయిస్తూ ఇంటి తాళం చెవిని అందజేశారు. గతంలో స్పీకర్ ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వ డంతో లబ్ధిదారులు ఫాతిమా, ఆసియాబేగం పోచారంకు కృతజ్ఞతలు తెలిపారు.

టేకేదారులకు పింఛన్ల పంపిణీ

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో బుధవారం బీడీ టేకే దారులకు బుధవారం పింఛన్లను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పం చ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ తహసీల్దార్‌గా బదిలీపై వ చ్చిన శ్రీకాంత్‌కు, అలాగే ఆర్మూర్ కోర్టులో రెండో త రగతి మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటే ష్‌ను చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ సభ్యులు బుధవారం సన్మానించారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రిలే దీక్షలు కొనసాగిస్తాం

బోధన్: తమ సమస్యలు పరిష్కరించే వరకు రిలే ని రాహార దీక్షలు కొనసాగిస్తామని ఎన్డీఎస్‌ఎల్ కార్మిక నాయకుడు నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం 26వ రోజు కార్మికులు రిలే దీక్షలు కొనసాగించారు. కార్మికులు రాంసింగ్, రమేష్‌లు కూర్చున్నారు.కా ర్మికులు పాల్గొన్నారు.

అన్నా బావుసాతే జయంతి వేడుకలు

రెంజల్(బోధన్): మండలంలోని బోర్గాం గ్రామం లో బుధవారం అన్నా బావుసాతే జయంతి వేడుక లను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ప్రజలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ వాణీ, ఉప సర్పంచ్ ఫిరోజ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లలితా పారాయణం



బాల్కొండ: మండల కేంద్రంలో అమృతధార సేవా సంస్థ ఆధ్వర్యంలో, పండితుడు హరాచారి నారా యణ సమక్షంలో చేపట్టిన లలితా సహస్రనామా పా రాయణం భక్తిశ్రద్ధలతో బుధవారం నిర్వహించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

డ్యుయల్ డెస్క్ బెంచీల వితరణ

బాల్కొండ: మండల కేంద్రంలోని మోడల్ పాఠశా లకు బుధవారం వసంత టూల్ క్రాఫ్ట్‌మేనేజింగ్ డైరె క్టర్ ఏనుగు దయానంద్‌రెడ్డి 20 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందించారు. ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి

ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను పా టిస్తూ వెంటనే పదోన్నతులు, బదిలీలకు షెడ్యూల్ విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలయ్య, రాజన్న బుధవారం డి మాండ్ చేశారు. పదోన్నతులు, బదిలీల నిర్వ హణపై హైకోర్టు స్టే వెకెట్ చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వ డంతో మార్గం సుగమమం అయిందన్నారు.

కల్యాణ మండపం ప్రారంభం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయ ప్రాంగణంలో ఇటీవల దొండి అనసూయ, మారుతి దంపతుల ఆర్థికసాయంతో కల్యాణ మం డపం నిర్మించారు. పనులు పూర్తికావడంతో శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించి, బుధవారం మండపా న్ని ప్రారంభించారు. దాతలను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, సర్వసమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కర్తన్ దినేష్‌లు, కౌన్సిలర్ రమేష్ సన్మానించారు.

పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

రుద్రూర్/బోధన్: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సి లిండర్ ధరలను తగ్గించడంతో బీజేపీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బుధ వారం రుద్రూర్, బోధన్ మండలాల్లో బీజేపీ నాయ కులు, ప్రజలు పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభి షేకం నిర్వహించారు.

నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు

బోధన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో గురువారం ఉదయం 11 గంటలకు రాఖీ పండుగ వేడుకలు నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో ఎమ్మెల్యే షకీల్ పాల్గొని, బీసీబంధు చెక్కులను పం పిణీ చేయనున్నట్లు తెలిపారు.

నేడు చందూరు మండల సమావేశం

వర్ని: చందూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించను న్నట్లు ఎంపీడీవో లీలావతి ఒక ప్రకటనలో తెలి పారు. సమావేశానికి అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని కోరారు.

కలెక్టర్‌కు రాఖీ కట్టిన కోటగిరి మాజీ సర్పంచ్

రుద్రూర్: కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు బుధ వారం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యురాలు, కోటగిరి మాజీ సర్పంచ్ హంగర్గా స్వరూప రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.